ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం
విశాఖపట్నం కేంద్రం
జాతీయ వార్తలు

తేదీ: 16-11-2024 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

ముఖ్యాంశాలు

- దేశంలో ఒక లక్ష ఇరవై ఐదు వేలకు పైగా అంకుర సంస్థలతో దేశం గర్వించేలా యువత ఉత్సాహం చూపుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.
- భారత స్వాతంత్ర్య పోరాటంలో, ఎమర్జెన్సీ సమయంలో పత్రికారంగం ప్రధాన పాత్ర పోషించిందని మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.
- రాబోయే నాలుగు రోజుల్లో వాయువ్య, మధ్య భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది.
- కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) పారదర్శకత విశ్వసనీయతతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = =

దేశంలో 1.25 లక్షల అంకుర సంస్థలతో దేశం గర్వించేలా యువత ఉత్సాహం చూపుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈరోజు ఢిల్లీలో ఒక సదస్సులో మోడి పాల్గొని మాట్లాడారు. దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, తమ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటూ, ప్రజల కోసం ప్రగతి మంత్రంతో పని చేస్తోందని అన్నారు. 2014లో దేశం యొక్క యూనియన్ బడ్జెట్ దాదాపు 16 లక్షల కోట్లుగా ఉండగా, నేడు అది 48 లక్షల కోట్ల రూపాయలకు చేరిందని మోదీ తెలిపారు. కొత్త పాఠశాలలు, పరిశోధనా సదుపాయాలు, రైలు రంగానికి నిధులు కేటాయించడంతో ఇప్పుడు మూలధన వ్యయం 11 లక్షల కోట్ల రూపాయలను అధిగమించిందని ఆయన పేర్కొంటూ..

బైట్.. ప్రధానమంత్రి (46 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = = =

కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) పారదర్శకతతో పనిచేస్తోందని, దాని విశ్వసనీయత, ప్రామాణికత ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన 4వ ఆడిట్ దివాస్‌లో ఆయన ప్రసంగిస్తూ, భారతీయ ఆడిటింగ్ వ్యవస్థను అధ్యయనం చేయడానికి వివిధ దేశాల నుండి భారతదేశానికి వచ్చిన ప్రజలను తాను గమనించానని స్పీకర్ పేర్కొన్నారు. వారు భారతీయ వ్యవస్థ నుండి నేర్చుకుని వారి స్వంత దేశాల్లో అమలు చేసేందుకు ప్రయత్నిస్తారన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = =

న్యూఢిల్లీలో జరుగుతున్న 43వ ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ (ఐఐటీఎఫ్)లో మంత్రిత్వ శాఖ మండపాన్ని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఈరోజు ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకలో సింగ్ పాత్రికేయులతో మాట్లాడుతూ, ఈ మేళా కళాకారులకు పెద్ద వేదికగా అభివర్ణించారు. ఈ ఏడాది భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జనజాతీయ ఇతివృత్తంపై ప్రత్యేక చేనేత, హస్తకళా ఉత్పత్తులను మండపంలో ఉంచినట్లు మంత్రి పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = =

నైజీరియా, బ్రెజిల్, గయానా దేశాల్లో ఆరు రోజుల పర్యటన కోసం ప్రధాని నరేంద్రమోదీ ఈరోజు బయలుదేరి వెళ్లారు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ నైజీరియాకు వెళ్తున్నారు. 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారి. బ్రెజిల్ లో జరిగే జి-20 దేశాల సమావేశాలకు ప్రధాని హాజరవుతారు. నవంబర్ 19 నుండి 21 వరకు గయానాలో పర్యటిస్తారు. 1968 తర్వాత భారత ప్రధాని గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి. తన విదేశీ పర్యటనకు వెళుతున్న సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటన చేస్తూ.. నైజీరియాలోని భారతీయ సమాజంతో పాటు తనకు హిందీలో స్వాగత సందేశాలు పంపిన నైజీరియన్ ప్రజలను కలవడానికి ఆత్రుతగా ఉన్నానని పేర్కొన్నారు. ఈ ఏడాది బ్రెజిల్ భారతదేశం యొక్క వారసత్వాన్ని కొనసాగించిందని,

“ఒకే భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు ఆలోచనకు అనుగుణంగా అర్థవంతమైన చర్చలు జరగాలని మోడీ ఆకాంక్షించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

రాబోయే నాలుగు రోజుల్లో వాయువ్య, మధ్య భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్ క్రమంగా తగ్గుతాయని భారత వాతావరణ విభాగం (IMD) ఈరోజు అంచనా వేసింది. పంజాబ్, హర్యానా, వాయువ్య రాజస్థాన్, తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో రేపటి వరకు రాత్రి, ఉదయం వేళల్లో దట్టమైన నుండి చాలా దట్టమైన పొగమంచు పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలిపింది. నవంబర్ 17వ తేదీ వరకు దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో ఉరుములు, మెరుపులతో పాటు కొన్ని చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

==========================

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

భారత స్వాతంత్ర్య పోరాటంలో, ఎమర్జెన్సీ సమయంలో పత్రికారంగం ప్రధాన పాత్ర పోషించిందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ పత్రికా దినోత్సవ కార్యక్రమంలో దృశ్య మాధ్యమ విధానంలో పాల్గొన్న మంత్రి  కీలకోపన్యాసం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో వార్తా మాధ్యమాల పాత్రను కొనియాడారు. సంప్రదాయ వార్తా మాధ్యమాల నుండి డిజిటల్ వార్తా మాధ్యమాలకు వినియోగం వేగంగా మారుతోందన్నారు. చెల్లింపు వార్తలు సమాజానికి పెను ముప్పుగా పరిణమించిందని పేర్కొంటూ..

బైట్.. మంత్రి అశ్విని వైష్ణవ్ (33 సెకన్లు)

సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ మాట్లాడుతూ వార్తల, కథనాల ప్రామాణీకరణను తనిఖీ చేసే పిఐబి ఫ్యాక్ట్ చెక్ విభాగాన్ని  ప్రశంసించారు. ప్రజాస్వామ్యానికి జర్నలిజం నాల్గవ స్తంభమని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పనిచేయడం ప్రారంభించిన నవంబర్ 16వ తేదీన ప్రతి సంవత్సరం జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకుంటారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ (ఎన్ఎఫ్ డి సి ), ఎంటర్టైన్మెంట్ సొసైటీ ఆఫ్ గోవా (ఇఎస్ జి ) సహకారంతో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నవంబర్ 20 నుండి 28 వరకు గోవాలో 55వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ) వేడుకలు నిర్వహిస్తోంది. ఈ వేడుకల్లో 'బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ ఆఫ్ ఇండియన్ ఫీచర్ ఫిల్మ్' అవార్డు విభాగంలో 5 భారతీయ సినిమాలను ప్రదర్శించనున్నారు. మణిపురి సినిమా బూంగ్, తెలుగు సినిమా రజాకార్, మారాటి సినిమా ఘరాట్ గణపతి, కన్నడ సినిమా మిక్కా బన్నాడ హక్కి, మలయాళం సినిమా తానూప్ లను ప్రదర్శిస్తారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఈరోజు జరిగిన ఘోర రహదారి ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు సభ్యులతో సహా ఏడుగురు మరణించారు. డెహ్రాడూన్-నైనిటాల్ జాతీయ రహదారిపై ధాంపూర్ ప్రాంతంలో వేగంగా వచ్చిన కారు త్రిచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బిజ్నోర్ జిల్లా ఎస్పీ అభిషేక్ ఝా ఆకాశవాణితో మాట్లాడుతూ, ఒక కుటుంబంలోని ఆరుగురు సభ్యులు మొరాదాబాద్ నుండి తమ స్వస్థలమైన తిబారీకి మూడు చక్రాల వాహనంలో వస్తుండగా, కారు వారి వాహనాన్ని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఛత్తీస్‌గఢ్‌లో ఈరోజు భద్రతా బలగాలు జరిపిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు మావోయిస్టులు మరణించారు. నారాయణ్‌పూర్ జిల్లాలోని నార్త్ అబూజ్‌మాద్ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల సమాచారం అందడంతో భద్రతా బలగాల సంయుక్త బృందం ఆ ప్రాంతంలో సోదాలు నిర్వహించింది. ఆపరేషన్ సమయంలో జరిగిన ఎన్ కౌంటర్ ఫలితంగా ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. హతమైన మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇది కాకుండా, సంఘటన స్థలం నుండి సెల్ఫ్-లోడింగ్

రైఫిల్‌తో సహా పెద్ద సంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఎదురుకాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడి ఆసుపత్రిలో చేరారు. వారి పరిస్థితి నిలకడగా ఉంది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

బీహార్ రాజ్‌గిర్ హాకీ స్టేడియంలో జరుగుతున్న హాకీ మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య భారత్ ఈరోజు సాయంత్రం జరిగిన నాలుగో మ్యాచ్‌లో చైనాను 3-0తో ఓడించింది. ఈ విజయంతో భారత్ నాలుగు వరుస విజయాలతో టోర్నీలో చైనాను వెనక్కు నెట్టి అగ్రస్థానం చేరుకుంది. భారత జట్టు సభ్యులు సంగీత, సలీమా, దీపిక చేసిన గోల్స్‌తో ఈ మ్యాచ్‌లో విజయం సాధించారు. కెప్టెన్ సలీమా టెటె ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికైంది. ఈరోజు జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో జపాన్ 2-1తో మలేషియాపై, కొరియా 4-0తో థాయ్‌లాండ్‌పై విజయం సాధించాయి. రేపటి మ్యాచ్‌ల్లో భారత్ సాయంత్రం 4.45 గంటలకు జపాన్‌తో తలపడనుంది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =
= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =